
# ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా , ప్రజావాణిలో 107 ఫిర్యాదుల స్వీకరణ



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఖుష్బూగుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారుల ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి ఫిర్యాదులు పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల నుండి తహాశీల్దార్లు, యంపిడిఓ లు ఆన్లైన్ ద్వారా ప్రజావాణిలో తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్న చింత కుంట మండల తహసీల్దార్ తో మాట్లాడుతూ మండలానికి సంబంధించిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ వెంటనే వాటిని పరిశీలించి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 107 ఫిర్యాదులను అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జెఎల్‌బి హరిప్రియ, డిఆర్ఓ రామ్ రెడ్డి, జెడ్‌పి సిఈఓ ఇంచార్జి, డిపిఓ వెంకట్ రెడ్డి, ఆర్‌డిఓ నవీన్, డిఆర్‌డిఓ నరసింహులు, జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల్/నారాయణపేట




హెల్త్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## తల్లిబిడ్డా సంక్షేమానికి

# చేయూత

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- స్వంత నిధులతో యెన్నం హెల్త్ కిట్లు పంపిణీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ ప్రజల ఆరోగ్య సంక్షేమం పట్ల తనకున్న నిబద్ధతను మరోసారి చాటుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన స్వంత నిధులతో నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు యెన్నం హెల్త్ కిట్”లు, యెన్నం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి, శిశు ఆరోగ్యం ప్రతి కుటుంబానికి అత్యంత ముఖ్యమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది బలమైన పునాది అవుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలతో పాటు వ్యక్తిగతంగా కూడా ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు. హెల్త్ కిట్‌లలో తల్లి, శిశువు ఆరోగ్య సంరక్షణకు అవసరమైన ముఖ్య వస్తువులను అందించడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే హెల్త్ కార్డుల ద్వారా తల్లులు, శిశువులకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. రంగ అజ్మీర, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్ పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

## ఆర్జీలను త్వరితగతిన

# పరిష్కరించాలి

- నేటి నుండి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించాలి
- వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలి
- వసతి గృహాలను తరుచుగా పర్యవేక్షించాలి

**గద్వాల ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి – మిగతా4లో..

# అత్యవసర సేవలు ఆపవద్దు

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**ఆరోగ్య శ్రీ అత్యవసర సేవలు ఆపవద్దు**

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**



హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే, కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఆరోగ్య శ్రీ అత్యవసర సేవలు ఆపవద్దని ఎమ్మెల్యే తుడి మేగా రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎంసి హెచ్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గత ఏడాది కాలంలో ఆయా ఆసుపత్రుల్లో నమోదైన ఓపీడీ, ఐపీడి, రెఫర్ కేసుల వివరాలను ఆరా తీశారు. దీనిపై సూపరిండెంట్ స్పందిస్తూ జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు మొత్తం 3.65 లక్షల ఓపీడీ నమోదు కాగా, 33 వేల ఐపీడి నమోదైనట్లు తెలిపారు. నెలకి సగటున 90 నుంచి 150 కేసులను మహబూబ్‌నగర్ కు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. హై రిస్క్ ఉన్న కేసులను సిస్టంలో ఎంట్రీ చేసిన తర్వాత సమాచారం అందించి రిఫర్ చేయాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ జిల్లాలోని ఆసుపత్రికి వచ్చే రోగులను, లేదా అత్యవసర కేసులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయకుండా ఉండేందుకు ఇక్కడ కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకోసం ఏమేం అవసరం ఉన్నాయో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. వైద్యుల నివేదిక ప్రకారం ఆస్పత్రులకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. జిల్లాలో ఐసీయూ ఏర్పాటు చేయడానికి ఏమేం సౌకర్యాలు ఉండాలో సూచించాలన్నారు. ఆయా సౌకర్యాలకు సంబంధించి వైద్యశాఖ అధికారులు నివేదిక అందించి ఐసీయూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ అప్రూవల్‌రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. జిజిహెచ్, ఎంసిహెచ్‌లలో కనీస మౌలిక వసతులకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉంటే వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పెబ్బేర్ లో ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖిల్లా గణపురం మండలం లోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించడంపై ఎమ్మెల్యే అధికారులకు తగు సూచనలు చేశారు. నైట్ టైం ఆస్పత్రుల్లో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇక వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య మెరుగ్గా ఉందని, అదేవిధంగా చిన్నపిల్లల వైద్యం, కంటి చికిత్స సంబంధించిన విభాగాల్లో వనపర్తి వైద్యశాఖ పనితీరు బాగుందని ఎమ్మెల్యే అభినందించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ అరుణ కుమారి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఆర్ఎంవో రెడ్డి కుమారి, ఐఎంఏ ప్రెసిడెంట్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్‌గౌడ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ –మిగతా4లో..

# వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూగుప్తా

**తీవ్రమైన ఎండ,పెరుగుతున్న ఉష్ణోగ్రతలలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**తీవ్రమైన ఎండ,వడదెబ్బ పై ప్రజారోగ్య సూచనలు పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 6 ప్రభాత వార్త :** జిల్లాలో వేసవిలో ముందుగానే ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వడదెబ్బపై తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని ,అందువల్ల వడదెబ్బకు గురికాకుండా తీసుకునే ముందస్తు జాగ్రత్తలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలను పాటించాలని, తప్పని పరిస్థితులలో బయటికి వెళ్ళవలసి వస్తే తలపై టోపీ ధరించి వెళ్లాలని, సరిపోయినంతగా తాగునీరు,ద్రవపదార్థాలు, ఓఆర్ఎస్ పాకెట్లు,నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు వంటివితరచూ తీసుకుంటూ ఉండాలని తెలిపారు .సన్నని వదులుగా ఉండే లేతరంగ దుస్తులు వాడటం, ధరించడం చేయాలని చెప్పారు. ఎండలు అధికంగా ఉన్న సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని ఉదయం, సాయంత్రం సమయంలోనే బయటకు వెళ్లాలని తెలిపారు. చిన్న పిల్లలు గర్భిణీలు,వయో వృద్ధులు వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉందని,, వారినిజాగ్రత్తగా చూసుకోవాలని, ఉపాధి హామీ కూలీలు వడ దెబ్బకు గురికాకుండాప్రత్యేక చర్యలు తీసుకోవాలని ,పని చేసే స్థలంలోతాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ఐ.సి.డి.ఎస్ ఇతర శాఖల్లో ఎండలో ఎక్కువగా పని చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బకు గురైన వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్‌ని సంప్రదించాలని సరైన సలహాలు తీసుకోవాలని సూచించారు. అన్ని ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను వైద్య సదుపాయాలను ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఎస్‌సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా, లేదా చూసుకోవాలని సూచించారు. నీటి నాణ్యతను పిపిఎం మీటర్లతో పరీక్షించాలని తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా, ఆహారం లేదా బయట ఆహారం తినకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హాస్టల్ వార్డెన్లు తాజా ఆహారం అందించాలని ఆదేశించారు. పిల్లలు,గర్భిణీలు సంరక్షణ ప్రత్యేక శ్రద్ధ వహించాలని,అంగన్‌వాడీ సిబ్బంది చిన్నపిల్లలను ప్రత్యేకంగా చూసుకోవాలని, వేడి సమయంలో బయట ఆడనివ్వకూడదని సూచించారు. బయటకు వెళ్లినప్పుడు చెప్పులు ధరించాలని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్య కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీటి పైపుల లీకేజీలు నివారించి, నీటి ట్యాంకులను శుభ్రపరచడం, క్లోరినేషన్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. కృష్ణ మాట్లాడుతూ ఎండ వేడి వల్ల అధిక చమటలు రావడం, డీహైడ్రేషన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. అధిక జ్వరం, తక్కువ మూత్ర విసర్జన, దాహం, నాలుక ఎండిపోవడం – మిగతా4లో..



వరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ డా.వినీత్

## మైనర్ బాలిక హత్య కేసులో


# నిందితుడి అరెస్ట్

**నారాయణపేట జిల్లా ఎస్పీ డా.వినీత్**

**నారాయణపేట,ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండలంలో అమిరెడ్డిపల్లి గ్రామంలో సంచలనం సృష్టించిన ఐదేళ్ల బాలిక హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. మార్చి 31న అనుమానాస్పద పరిస్థితుల్లో బాలిక మృతి చెందగా,ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.58/2026 కింద భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 137(2), 103(1),65(2),303(2)తోపాటు పిఓసిఎస్ఓ చట్టం సెక్షన్ 3 ఆర్/డబ్ల్యు4కింద కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించగా బాలికపై లైంగిక దాడి అనంతరం హత్య చేసినట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనను అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న జిల్లాఎస్పీ డా.వినీత్ ఆదేశాల మేరకు ఎస్‌డీపీఓ నల్లపు లింగయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ ఏ. మహేష్ పర్యవేక్షణలో 8 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలు, ఫీల్డ్ సమాచారం ఆధారంగా విస్తృత దర్యాప్తు చేపట్టారు దర్యాప్తులో భాగంగా అమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బక్క చిన్న నరసింహులు (42)ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై 2014లో కూడా అత్యాచారం ప్రయత్నం కేసు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందిస్తూ వారికి రివార్డ్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కేసు ఛేదనలో ఎస్‌డీపీఓ నల్లపు లింగయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ ఏ.మహేష్, సీఐలు శివశంకర్, రామ్‌లాల్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ సతీష్ కుమార్ రెడ్డి, డబ్ల్యుఎస్ఐ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్-బొలెరో వాహనం ఢీ

## - ఒకరు మృతి, మరో ముగ్గురి పరిస్థితి విషమం



మృతిచెందిన వెంకటయ్య

**కల్వకుర్తి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తాండ్ర గేటు సమీపంలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే... మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పెద్దఆదిరాల గ్రామానికి చెందిన పదిమంది బొలేరో వాహనంలో వంగూరు మండలంలో మామిడి కాయలు కోసేందుకు బయలుదేరారు. మార్గంమధ్యలో హైదరాబాద్ -శ్రీశైలం రహదారిపై ఆదివారం రాత్రి తాండ్ర సమీపంలోకి రాగానే బొలేరో వాహనం - ట్రాక్టర్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పెద్ద ఆదిరాలకు చెందిన వెంకటయ్య (40) అక్కడికక్కడే మృతి చెందారు. మరి కొంత మందికి గాయాల య్యాయి. గాయాలయిన వారిలో యాదగిరి, సుబ్రహ్మణ్యం, కృష్ణయ్యల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పాపయ్య, నరసింహ, శేఖరయ్య, రమేష్, రవీందర్, తిరుపతి, మంగలి రమేశ్, వడ్డెమల్లయ్య, ఎల్లయ్యతో పాటు వంగూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఆంజనేయులు తీవ్రంగా గాయపడ్డారు. మృతుడి భార్య గౌరమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

# ఇష్టానుసారంగా సీసీ రోడ్ల నిర్మాణం

## - అధికారుల అలసత్వమే గుత్తేదారుల నిర్వాహకం



ఇంటి గోడకు అతికించి వేసిన సీసీ



రోడ్డుకు ఇరువైపులా మట్టిపోయని దృశ్యం




ప్రమాణ స్వీకారం కాకముందే సర్పంచ్ శంకుస్థాపన చేసిన బోర్డు

**వంగూరు, ఏప్రిల్ 06 ప్రభాత వార్త:** గ్రామాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యతలు మండల ఉన్నత అధికారులుది. గ్రామాల్లో చేపట్టే సీసీరోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. కానీ అధికారుల నిరక్ష్యం కారణంగా గుత్తేదారులు తమ ఇష్టానుసారంగా సీసీ రోడ్లను నిర్మించి చేతులు దులుపుకుంటున్న వైనం చోటు చేసుకుంటుంది. డిసెంబర్ 11న సర్పంచ్ ఎన్నికలు జరిగినప్పటికి ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు డిసెంబర్ 20 నా ప్రమాణ స్వీకారం చేశారు. వంగూరు మండల కేంద్రంలో ఇటీవల నిర్మించిన సిసి రోడ్ల నిర్మాణం చేపట్టిన గుత్తేదారులు తమ ఇష్టానుసారంగా నిర్వహించారు. సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేటప్పుడు పనులు ప్రారంభించిన తేదీతో పాటు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు రోడ్లు నిర్మిస్తున్నారో ఆ హద్దులకు సంబందించిన గృహల యజమానుల పేర్లతో కూడిన బోర్డును సదరు ప్రదేశంలో ఏర్పాటు చేస్తారు. ఆ బోర్డు పై సర్పంచ్ ప్రమాణస్వీకారం చేయక ముందే డిసెంబర్ 14న పనులు ప్రారంభించినట్లు నమోదుచేయడం చూస్తే ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇదంత ఎందుకంటే నిర్మించిన రోడ్డు పనుల బిల్లులకోసం ముందుస్తుగా రికార్డులు చేసుకోవాలనే ఆలోచనతో ఏర్పాటుచేశారని చెప్పుకోవచ్చు. సీసీరోడ్లు నిర్మాణం పూర్తయిన తర్వాత క్యూరింగ్ కాగానే సీసీ రోడ్లకు (షోల్డర్) ఇరువైపులా మట్టిని పోసి వాహనదారులకు, కాలనీవాసులకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సి ఉంటుంది. కానీ గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లు క్యూరింగ్ అయిపోయిన నేటికి కూడా సీసీరోడ్లకు ఇరువైపులా మట్టిని పోయకుండానే వదిలేసిన తీరు కనిపిస్తుంది. సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్న ప్రదేశంలో ఇంటి నిర్మాణం జరుగుతున్న ఇంటి గోడలకు కలుపుకొని నిర్మాణాలను చేపట్టడం శోచనీయంగా మారింది. ఈ నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన అధికారులు నిరక్ష్య ధోరణి వహించడం తోనే ఇలాంటి నిర్మాణాలకు గుత్తేదారులు పూనుకుంటున్నారని చెప్పుకో వచ్చు. ఇలా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకోవాల్సిన అధికారులే నోరు మెదపకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

# వనమహోత్సవం ప్రణాళికను సిద్ధం చేయండి

## జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** రాబోయే వర్షాకాలం ప్రారంభంలో నిర్వహించబోయే మొక్కలు నాటే వనమహోత్సవం కార్యక్రమానికి ఇప్పటినుండే ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే వనమహోత్సవం కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ, జిల్లా పంచాయతీరాజ్‌శాఖ, జిల్లా అటవీ శాఖ, ఇతర అధికారులు కలిసి సమగ్ర ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈఏడాది జిల్లాలో 58లక్షల మొక్కలు నాటే లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఆ లక్ష్యం 100 శాతం పూర్తి చేసేందుకు సమగ్ర ముందస్తు ప్రణాళిక ఎంతో అవసరం అని అన్నారు. గతంలో నాటిన మొక్కల స్థితిపై సర్వే నిర్వహించాలని, వాటిలో ఎన్ని మొక్కలు ఉన్నాయి, ఎన్ని చనిపోయాయి నివేదిక తయారు చేయాలని సూచించారు. అలాగే 2027-28 సంవత్సరానికి కూడా ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని తెలిపారు.

**తడిభూములు (వెట్‌ల్యాండ్స్) గుర్తింపు...**

జిల్లాలో తడి భూములు (వెట్‌ల్యాండ్స్) గుర్తింపు గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2.5 హెక్టార్‌ల కంటే విస్తీర్ణం ఉంటే చెరువులను గుర్తించి పరిరక్షించాలని, జిల్లాలో మహబూబ్ నగర్ పట్టణంలోని పెద్ద చెరువు,మహమ్మదాబాద్ చెరువును గుర్తించినట్లు జిల్లా అటవీ అధికారి తెలిపారు. స్టేట్మెంట్ పంపించాలని, అటవీ శాఖ నోటిఫికేషన్ ప్రతిపాదనలు రూపొందిస్తుందని తెలిపారు. జన గణన 2027 లో భాగంగా ఎన్యూమరేటర్ లు,సూపర్‌వైజర్‌లకు చార్జీ అధికారులు సోమవారం లాగిన్‌లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. మండల స్థాయిలో మంగళ వారం, బుధవారం ఎంపిడిఓలు, ఎంపిఓ, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శి, మండల గణాంకా అధికారులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి 700 నుంచి 800 జనాభా యూనిట్లుగా విభజించి, రెవెన్యూ గ్రామం,హ్యాబిటేషన్ వారీగా ఎన్యూమరేషన్ బ్లాక్‌లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 18 న శిక్షణా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జనాభా గణన 2027 లో భాగంగా మే నెలలోతొలి దశ హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్‌కు సన్నాహక కార్యక్రమాలు పూర్తి చేయాలని –మిగతా4లో..

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**రేవల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** శానాయిపల్లి గ్రామంలో బిజెపి ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మోదీ ప్రభుత్వం చేసిన పథకాల గురించి సర్పంచి మేకల కృష్ణయ్య మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తులతో ఏర్పడినటువంటి భారతీయ జనతా పార్టీ ఈరోజు 14 కోట్ల కార్యకర్తలతో ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. 1980 ఏప్రిల్ 6న ఏర్పడినటువంటి భారతీయ జనతా పార్టీ 1984లో రెండు పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుని వరుసగా మూడు పర్యాయాలు పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎందరో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఆత్మ బలిదానాలు చేశారన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాల స్థాయిలో నిలబెట్టడానికి భారతీయ జనతా పార్టీ అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు దూరెడ్డి శివారెడ్డి సర్పంచ్ మేకల కృష్ణయ్య, నాయకులు మండ్ల మల్లయ్య ,దూరెడ్డి, కరుణాకర్ రెడ్డి, కండె సాయిలు, వెంకట్ రెడ్డి, కృష్ణా రెడ్డి, కత్తెశ్రీశైలం, అజయ్ గౌడ్, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.


వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ధన్వాడలో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**ధన్వాడ,ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధికి కీలకమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జ్యోతి రామచంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో చాలా కాలంగా ఉన్న రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీ నిధుల ద్వారా రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని చెప్పారు. గ్రామాభివృద్ధికి సహకారం అందించిన ఎంపీ డీకే అరుణమ్మకు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహులు, వార్డు సభ్యులు, జిల్లా నాయకులు ఉమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

## మేరా యువభారత్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ

**నారాయణపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఏడివెల్లి గ్రామంలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా యువ శక్తి యువజన సంఘం సభ్యులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణయువజన సంఘాలను మేరా యువభారత్‌తో అనుసంధానం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈఅనుసంధానం ద్వారా యువతకు విభిన్న అవకాశాలు, ప్రోత్సాహం లభిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువజన సంఘ సభ్యులకు వాలీబాల్, ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఫ్రిస్బీ, స్కిప్పింగ్ వంటి క్రీడా సామగ్రిని అందజేశారు. గ్రామ సర్పంచ్ ఎస్.ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు యువతలో చైతన్యాన్ని పెంచి వారిని సామాజిక సేవ వైపు దారి చూపుతాయని అన్నారు. యువ శక్తి యువజన సంఘం అధ్యక్షుడు రమేష్ గౌడ్, మేరా యువభారత్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకు లు నీలి శ్రీనివాస్, మహేష్, తమప్ప వెంకటేష్, భీమేష్,ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడాసామాగ్రి అందజేస్తున్న దృశ్యం

## బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నారాయణపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యక్తి కంటే పార్టీ, పార్టీ కంటే దేశం ముఖ్యం" అనే సిద్ధాంతంతో బీజేపీ ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. 1980లోనే నారాయణపేట మున్సిపల్‌లో బీజేపీకి మంచి స్థానం దక్కిందని,కానీ రాజకీయ పరిణామాల వల్ల చైర్మన్ పదవి దక్కలేదని ఆయన గుర్తు చేశారు. కేవలం ఇద్దరు సభ్యులతో ప్రారంభమైన పార్టీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని తెలిపారు. జాతీయవాదం, సాంస్కృతిక పునరుజ్జీవనం పునాదులపై బీజేపీ ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో"సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్" నినాదంతో దేశ అభివృద్ధికి పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఓటమిని స్ఫూర్తిగా, గెలుపును బాధ్యతగా తీసుకుంటూ నవభారత్ నిర్మాణం దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల రాఘవేంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామసుందర్, కౌన్సిలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.


బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో బిజెపి నాయకులు

## ఉచిత వైద్య శిబిరం అవగాహన సదస్సు నిర్వహణ

**నారాయణపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వార్డ్ నెంబర్ 7 కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్యశిబిరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ నాడేపల్లి భరత్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ప్ర భుత్వ వైద్యుడు జాంరాజ్ ప్రజలకు ఆరోగ్య సూచనలు అందిస్తూ పలు వ్యాధులపై అవగాహన కల్పించారు. శిబిరంలో స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఆశ కార్యకర్తలు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. వార్డ్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఇలాంటి శిబిరాలు ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని కౌన్సిలర్ తెలిపారు.


సదస్సులో మాట్లాడుతున్న వార్డ్ కౌన్సిలర్ నాడేపల్లి భరత్

## కల్తీ లేని ఆహారం తీసుకోవాలి, ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలి

**గద్వాల ఏప్రిల్ 06, ప్రభాతవార్త :** తినే ఆహారం ఫుడ్ పాయిజన్ అయితే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ప్రజలు కల్తీ లేని ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మొదటిరోజు సోమవారం ఫుడ్ సేఫ్టీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. గద్వాల గాంధీ చౌక్ లోని పాత డిఎంహెచ్వో కార్యాలయం వద్ద అదనపుకలెక్టర్ జెండా ఊపి ఫుడ్‌సేఫ్టీకి సంబంధించిన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యకంమైన ఆహార పదార్థాలను తీసుకోవాలని,ఇంట్లో కూడా ఎప్పటికప్పుడు వేడిగా వండుకొని భుజించాలన్నారు. ఆహారాన్ని వండే ముందు చేతులను, పాత్రలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కృత్రిమ రంగులు ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, అవి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారని, వీరికి సంబంధిత ఇతర శాఖల అధికారులు అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఫుడ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్ రెడ్డి, సీసీ వెంకటేష్, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ తీస్తున్న అధికారులు

# నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే ఇందిరమ్మరాజ్యం ఏర్పడింది

### నూతన గృహప్రవేశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే
### పేద ప్రజల సొంతింటి కల
### ప్రజా పాలనలో సీఎం తో సాధ్యమైనది

**ధరూర్ ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ధరూర్ మండలం పరిధిలోని పాల్చర్ల, చిన్నిపాడు గ్రామాలలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. ధరూర్ మండలం పరిధిలో పాల్చర్ల గ్రామంలో సంగీత భర్త ఆంజనేయులు మంజూరు కావడం జరిగింది. చిన్నిపాడు గ్రామంలో మహేశ్వరి భర్త భాస్కర్ నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. ఎమ్మెల్యేకి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో భాగంగా గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల పరిధిలోని పాల్చర్ల, చిన్ని పాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కావడం జరిగింది. నేడు ఇల్లు పూర్తి నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులనుతో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులుకు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ. ఎన్నో ఏళ్ళుగా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎంకి మంత్రికి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మురళి,నరహరి శ్రీనివాసులు,శ్రీను ముదిరాజ్, వ్యయసాయం మార్కెట్ డైరెక్టర్ అంజనేయులు,నాయకులు సురేందర్ రెడ్డి, అజయ్, దౌలన్న, రామాంజనేయులు, నర్సింగ్ రావు, వెంకటేష్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మ నూతన గృహప్రవేశలలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే

## సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలి

### ఎంఈఓ బాలరాజు, ఎస్సై జయన్న

**ఆత్మకూర్ ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** సమాజంలో నెలకొన్న రుగ్మతులను తొలగించి సమాజ మార్పు కోసం విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలని ఆత్మకూరు మండల విద్యాధికారి బాలరాజు ఆత్మకూరు ఎస్సై జయన్న తదితరులు విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన స్కౌట్స్ మరియు వెడ్స్ సర్టిఫికెట్లను పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న యూకేజీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థిని విద్యార్థులు మత్తు మరియు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడడమే కాకుండా సెల్ఫోన్ మోజులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ విషయంలో తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులకు చిన్నప్పటినుంచి సమాజ మార్పు కనుగుణంగా విద్యను కొనసాగిస్తూ జీవితంలో పై కలిగే విధంగా తోడ్పాటున అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్నటువంటి స్కౌట్స్ మరియు గైడ్స్‌లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డిజె విశ్వేశ్వర్ ప్రధానోపాధ్యాయులు లతా గంగాధర్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్ రాఘవేందర్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


విద్యార్థులకు స్కౌట్స్ సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎంఈఓ బాలరాజ్ ఎస్ఐ జయన్న

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

**ఆత్మకూర్ ఏప్రిల్ 6,ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కరించాలంటూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్ ఉపాధ్యక్షులు రాజు తదితరులు మాట్లాడుతూ గడచిన మూడు నెలలుగా ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించకపోవడంతో పస్తులు ఉండాల్సిన పరిస్థితులు దాపరిచాయని ఈ విషయాన్ని తక్షణమే పరిష్కరించేందుకు ఎంపీడీవో బాధ్యత వహించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వేసవికాలంలో ఉపాధి కూలీలు పని చేసే చోట తప్పనిసరిగా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేయాలని కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా ప్రతిరోజు 600 రూపాయలు వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పడుతుందని ఈ విషయాన్ని తక్షణమే ఉపసంహరించుకునేవిధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో పాటుగా కూలీలు పోలన్న, రాములు, ఆంజనేయులు, తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


పెద్దమందడిలో ఘనంగా 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దమందడి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలంలోని భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దమందడి, చిన్న మందడి వీరాయపల్లి కామ్రేడ్పల్లి, అమ్మపల్లి గ్రామాలు బిజెపి జండా ఆవిష్కరించి పార్టీ ప్రముఖ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీ ప్రముఖ నాయకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించుకున్నారు. కాశ్మీర్ అంశంలో ఆయన చేసిన పోరాటం మరువలేనివని కొనియాడుతూ ఆయన ఆశయాలను నేటి తరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ముఖర్జీ సేవలను స్మరిస్తూ కార్యకర్తలు నినాదాలు చేశారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి బిజెపి మండలం అధ్యక్షులు పూరి చెన్నయ్య, జనరల్ సెక్రెటరీ సుక్క మధు, పిట్టలరెడ్డి శ్రీనివాస్ సాగర్, నందిమల్ల కృష్ణయ్య, స్వాతి రెడ్డి, ఉప సర్పంచ్ గణేష్, ధర్మ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### గార్లపాడులో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోయిలకొండ ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** కోయిలకొండ మండలం గార్లపాడు గ్రామంలో జిల్లా బిజెపి నాయకుడు, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు వెంకట్ రామిరెడ్డి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగింది అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సైతం బిజెపి పార్టీ బలమైన శక్తిగా అవతరించబోతుందన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గార్లపాడు గ్రామంలో గార్లపాడు గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ , గంగపురి యాదవ్, గాజుల మొగులయ్య, రాజేందర్ యాదవ్, బాల్ రెడ్డి, మోహన్ గౌడ్, శ్రీనివాసులు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

## దేశ ప్రయోజనాలే లక్ష్యం

### బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో బిజెపి నాయకులు

**నవాబుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** దేశ అభివృద్ధి ప్రయోజనాలే ముఖ్యమని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ బిజెపి పనిచేస్తోందని 47వ పార్టీ ఆవిర్భావ వేడుకలో నవాబుపేట మండల బిజెపి నాయకులు అధ్యక్షులు లక్ష్మీనారాయణ కార్యదర్శి గణేష్ చారి పేర్కొన్నారు. 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజపేయి తొలి అధ్యక్షునిగా ఏర్పడిన బీజేపీ, నేడు నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందని కొనియాడారు. గత పదేళ్ల మోదీ పాలనలో దేశ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా ఇనుమడించిందని వారు తెలిపారు. బిజెపి పార్టీ భారత మాత సేవతో కూడినటువంటి పార్టీగా గుర్తింపు పొందడం దేశం కోసం ధర్మం కోసం బిజెపి పార్టీ స్థాపన జరిగిందని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అత్యున్నతమైన వంటి దేశ ఔన్నత్యం కోసం ధర్మం కోసం దేశ ప్రజలను శ్రేయస్సే ముఖ్యధ్యేయంగా సాగుతుందని బిజెపి పార్టీ సేవలు ఆర్థిక సామాజిక అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా దేశ ప్రజల సేవే లక్ష్యంగా పని చేయడంలో బీజేపీ పార్టీ కీలకమైనటువంటి పాత్ర వహిస్తుందని కొనియాడారు. పార్టీ కార్యకర్తల అందరికీ పార్టీ ఆవిర్బావ శుభాకాంక్షలు. ఈ ఆవిర్బావ వేడుకల్లో మండల నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గణేష్ చారి, కోశాధికారి రవి,ఉపాధ్యక్షులు కమలాకర్, వార్డ్ మెంబర్ యామిని, శివాజీ, భూత్ అధ్యక్షులు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.


బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బిజెపి నాయకులు

## ఎస్ఎ-2 ప్రశ్నాపత్రాల విడుదల


ప్రశ్నాపత్రాలను తీసుకుంటున్న కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్య

**భూత్పూర్,ఏప్రిల్ 6,ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖాధికార్యాలయం డీసీఈబీ నుంచి విడుదలైన స్కూల్ ఫైనల్ ఎగ్జామ్స్ సమ్మెటీవ్ అసెస్‌మెంట్-2 ప్రశ్నాపత్రాలను మండల విద్యాశాఖాధికారి, భూత్పూర్ కార్యాలయం నుంచి సోమవారం విడుదల చేశారు. ప్రశ్నాపత్రాల బెండిల్స్ ను భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల ఆయా పాఠశాలల హెచ్ఎంలు,కరస్పాండెంట్లకు మండల సీఆర్పీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు లాగూర్,ఇక్రమ్,నాగేంద్రంలతో పాటు ఎంఈఓ కార్యాలయ సిబ్బంధి కవిత,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైస్‌మిల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే


పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**ధరూర్ ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ధరూర్ మండల పరిధిలో ఉప్పేరు గ్రామ సమీపంలో శ్రీమారుతి రైస్ మిల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ మారుతి రైస్ మిల్‌ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి స్విచ్ ఆన్ చేసి రైస్ మిల్లు ప్రారంభించారు. ఎమ్మెల్యేకి సర్పంచు మిల్లు యజమాని శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సర్పంచ్ మహేశ్వరమ్మ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మురళి నరహరి శ్రీనివాసులు శ్రీను ముదిరాజ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు హనుమంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి,అజయ్ రామాంజనేయులు, దౌలన్న, నర్సింగ్ రావు, ఈశ్వర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ


కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బాలానగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. నిరుపేద ఆడపిల్లల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థికంగా ఉపయోగపడుతుందని, నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ లిఖితా రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి దత్తాత్రేయ, హరి సింగ్, నందీశ్వర్, మహేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**వడ్డేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల పదో తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించబడును. మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్ డ్రైవ్‌లో హైదరాబాద్ చెందిన క్యూస్షన్ ముత్తూట్ ఫైనాన్స్, ఎయిర్ వైన్స్ బుల్ అను కంపెనీలు జాబ్ మేళా నిర్వహిస్తున్నాయి. ఈమేళాలో డిగ్రీ మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు పాల్గొనవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రమా ఓబులేష్ తెలిపారు.

## బిజెపి నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది

**ఖిల్లా గణపురం ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వం దేశంలో నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ అన్నారు. సోమవారం బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో బిజెపి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాలను పటిష్ట పరుస్తూనే దేశ భద్రత కోసం 370 ఆర్టికల్‌ను రద్దు చేసిందని మహిళల గౌరవాన్ని కాపాడడం కోసం ప్రతి ఇంటికి మరుగుదొడ్లు మంజూరు చేసిందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు జన్ధన్ యోజన ఇంకా అనేక పథకాలను చేపట్టిందన్నారు. దేశ భద్రత కోసం ప్రతి భారతీ యుడు భాజపా సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీనాయకులు రవి, సత్య నారాయణ, శివశంకర్, ఆశన్న, దశరథ్, గోపాల్ రెడ్డి, గోపి, బాల ఆంజనేయులు గౌడ్, భద్రయ్య, రామచందర్, వెంకటేష్, పరమేశ్వర్, బెస్తరాజు, గణేష్ గౌడ్, తిరుపతి, మాసయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



బిజెపి జెండాను ఆవిష్కరిస్తున్న భాజపా అధ్యక్షుడు

## మైనార్టీలకు ఉద్యోగ అవకాశాలు

**నారాయణపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మైనారిటీలకు చెందిన నిరుద్యోగ యువత విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం తీసుకోవాలని లక్షల జీతాలతో మైనారిటీ నైపుణ్యం గల యువతకు విదేశాలలో ఉద్యోగాలు తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా దరఖాస్తుల ఆహ్వానం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా పలు దేశాలలో ఉద్యోగ అవకాశాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జర్మనీ దేశంలో రిజిస్టర్డ్ నర్సుల (పురుషులు/మహిళలు) కోసం అవకాశాలు ఉన్నాయని, జిఎన్ఎమ్ లేదా బీఎస్సీ నర్సింగ్ అర్హతతో పాటు అనుభవం అవసరమని పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 21 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ఇంగ్లీష్ భాషపై పట్టు ఉండటం, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. వసతి, ఆహారం, మెడికల్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు సంబంధిత కంపెనీలు కల్పిస్తాయని పేర్కొన్నారు. అర్హత గల, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు తమ బయోడేటా / సీవీని వెంటనే టామ్‌కామ్‌గ్లోబల్.జి.మెయిల్.కం, టాంకాం, రెస్యూమ్‌జి, మెయిల్.కాం కు పంపించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9440048590, 9440049937, 9440051452, 8919047600 నంబర్లను సంప్రదించవచ్చు అని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## డీసీసీలో భూత్పూర్ నుంచి ముగ్గురికి స్థానం

**భూత్పూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** కొత్తగా ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలో భూత్పూర్ నుంచి ముగ్గురికి చోటు దక్కింది. డీసీసీ ఉపాధ్యక్షుడిగా భూత్పూర్ మండలం పాతమొల్గర గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మందడి వెంకట నర్సింహ్మారెడ్డిని ఎంపిక చేయగా, డీసీసీ ప్రధాన కార్యదర్శిగా భూత్పూర్ పట్టణ కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషిస్తున్న మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్‌ను ఎంపిక చేస్తూ డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ ఉత్తర్వు జారీ చేశారు. ఇదే పదవికి భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్‌కు చెందిన పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు కె.చెన్నమ్మను ఎంపిక చేశారు. దీంతో డీసీసీలో భూత్పూర్ నుంచి ముగ్గురికి అవకాశం కల్పించినట్లయింది. తమపై నమ్మకం ఉంచి పార్టీ జిల్లా ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులు కట్టబెట్టిన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్‌కు, తమ ప్రియతమ ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డికి మందడితో పాటు లిక్కి విజయ్‌గౌడ్, చెన్నమ్మలు కృతజ్ఞతలు తెలిపారు. తమకున్న అపార అనుభవంతో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తామని వారు పేర్కొన్నారు.





## సామాజిక సేవతో ముందుకెళ్తా

**ఉప్పునుంతల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** పట్టణంలో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నానని, మీ సహకారం అందించాలని సామాజిక వేత్త ఎస్.రాజు అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణతో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహించారు. సోమవారం అచ్చంపేట పట్టణంలో తన సొంత ఖర్చుతో పాఠశాల పునః ప్రారంభానికి కృషి చేయడం జరిగిందని, మీ అందరి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యేను రాజు కోరారు. పట్టణానికిచెందిన ఎస్ రాజు చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణవాసులు ఎమ్మెల్యేకు వివరించారు. పట్టణానికి చెందిన సామాజికవేత్త రాజు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల రాజుకు విద్యనందించిన గురువులు ఎండి రజాక్ ప్రత్యేకంగా అభినందిస్తూ పట్టణంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఆయనకు సూచిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలకు తాను వెన్నంటి ఉంటానని రాజుకు భరోసా కల్పించారు.



ఎమ్మెల్యేతో మాట ముచ్చట నిర్వహించిన ఎస్. రాజు

## 6వ వార్డు ఉప ఎన్నికకు నామినేషన్

### దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి సుజాత

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ ఉప ఎన్నికల్లో భాగంగా బీజేపీ అభ్యర్థి సుజాత నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరుగగా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు గాను 6వ వార్డు అభ్యర్థి అభ్యర్థిగా పోటీ చేసిన ఎరుకలి మహాదేవప్ప ఎన్నికలకు ముందు రోజు ఆత్మహత్య చేసుకోవడంతో ఎన్నికల సంఘం 6వ వార్డు ఎన్నికలు వాయిదా వేసింది. దీంతో తిరిగి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో నామినేషన్ దాఖలకు చివరి రోజైన సోమవారం బీజేపీ అభ్యర్థిగా దివంగత ఎరుకలి మహాదేవప్ప భార్య సుజాత బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 18న పోలింగ్ జరగనుంది. 20న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.రాజశేఖర్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్, చందాపూర్ రాము కొండయ్య, నరసింహులు, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి సుజాత

## గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

### ఆరు కొత్త మోటర్లు బిగించిన సర్పంచ్

**నవాబుపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మా గ్రామంలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామ సర్పంచ్ అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఏ వాడలో కూడా నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా గ్రామ సర్పంచ్ రవి కిరణ్ బోరు మోటర్లు బిగించి నీటి సమస్య లేకుండా రెండు బోర్ల తవ్వకం చేసి దాదాపు 6 చోట్ల బోర్లు మరమ్మతులు చేయించి కొత్త మోటార్లను బిగించారు. ఏ గల్లిలో తవ్విన నీళ్లు పుష్కలంగా పడటం గ్రామస్తుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. అతి కొద్ది రోజుల్లోనే సర్పంచ్ రవి కిరణ్, గ్రామ వార్డు సభ్యుల సహకారంతో గ్రామంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టారు. వరుసగా 6 బోరు మోటార్లు కొత్తవి బిగించారు. వాటి ద్వారా వాడ వాడలో సింగిల్ మోటార్ల ఏర్పాటుతో నీటి సరఫరా చేయించడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ పనితీరును అభినందిస్తున్నారు.



నీటి ఎద్దడి తీర్చేందుకు కొత్త మోటార్లు బిగిస్తున్న దృశ్యం

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### ప్రతి సంక్షేమ పథకంలో మహిళలకు ప్రాధాన్యత

### పాడి పరిశ్రమతో అధిక ఆదాయం

### దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**చిన్న చింతకుంట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ;** మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఈ ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లాల్ కోట గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం లో భాగంగా గ్రామీణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో విజయ తెలంగాణ డైరీ పార్లర్ ను తెలంగాణ రాష్ట్ర డైరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ బ్యాంకు ద్వారా వెనువెంటనే రుణాల అందిస్తూ వారు ఆర్థికంగా ఎదగాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మహిళా సంఘ సభ్యురాలు మరణిస్తే 10 లక్షల ఇన్సూరెన్స్ అందిస్తున్నామన్నారు. ఆ సభ్యురాలు తీసుకున్న అప్పు మరల కట్టాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. మహిళా సంఘాల మహిళలకు రుణాలు ఇచ్చి బస్సులకు ఓనర్లు చేశామన్నారు. గ్రామీణ మహిళలకు స్కూల్ యూనిఫామ్ కుట్టడం కాంట్రాక్టు, ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ ఫామ్, పశువుల పెంపకం వంటి పథకాలతో వారు ఎదుగుతూ పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ మండలంలో సోలా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకై స్థల పరిశీలన పూర్తి చేశామని, త్వరలోనే మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాట్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మొదటి ఏడాదిలోనే 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను ఇచ్చామన్నారు. మూసాపేట మండల కేంద్రంలో పాల శీతలీకరణ కేంద్రాన్ని పున: ప్రారంభించాలని విజయ డైరీ చైర్మన్ ను ఎమ్మెల్యే కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి పెడితే ప్రతినెల స్థిరమైన ఆదాయం వస్తుందని తెలంగాణ రాష్ట్ర డైరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో లక్ష 50 వేల లీటర్ల పాల సేకరణ చేస్తున్నామని కానీ విక్రయాలు లేక కొంత ఇబ్బంది ఏర్పడుతుందని దీని దృష్టిలో ఉంచుకొని మహిళా సంఘాల ద్వారా ఆయా గ్రామాలలో విజయ తెలంగాణ పాల డైరీ లను ఏర్పాటు చేయాలని లక్ష్యంతోనే లాల్కోట గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం మహిళా ప్రభుత్వమని మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్లన్న, డైరీ జీఎం మధుసూదన్, డిడి శ్రీనివాసులు, క్వాలిటీ కంట్రోలర్ ధనరాజ్, డిపిఎం అరుణ దేవి, ఏపి ఎం రవికుమార్, నాగమణి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, సర్పంచులు గోపాల్, శివకుమార్, ఆంజనేయులు, ఈశ్వర్ సింగ్, ఆంజనేయ గౌడ్, నాయకులు వెంకటేష్, వట్టెం శివకుమార్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి శిరీష, డైరీ నిర్వాహకులు సునీత నరసింహులు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాల డైరీ ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ డైరీ చైర్మన్ అమిత్ రెడ్డి

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

### ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 2026,27 విద్యా సంవత్సరానికి గాను సోమవారం ప్రత్యేక ప్రవేశాల నమోదు కార్యక్రమం (బడిబాట) నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మండలంలోని మర్రిపల్లి, కొత్త రాంనగర్, ఉప్పరి పల్లి గ్రామాల్లో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత ఏకరూప దుస్తులు తదితర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిఎం శ్రీ పథకం, పిఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలలో అత్యాధునిక మౌలిక వసతులు, డిజిటల్ తరగతులు, నాణ్యమైన విద్య, క్రీడా సౌకర్యాల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు ఉచిత పథకాల పట్ల అవగాహన కల్పించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోకల సతీష్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఇంటింటి ప్రచారంలో పిఎం శ్రీ పాఠశాల ఉపాధ్యాయులు

## బీకేఎస్ రైతు సంఘ సేవకులకు సన్మానం

**దామరగిద్ద, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** దేశానికి ఎలాంటి స్వార్థం లేకుండా ఆహారం అందించే రైతులు నిస్వార్థ సేవలో రాత్రింబవళ్లు శ్రమిస్తూ సమాజానికి అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దామరగిద్ద మండలం శిరిడి సాయిబాబా దేవాలయం నిర్మాణకర్త వెంకటప్ప, భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) కమిటీ సభ్యులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ ప్రాంతంలో సామాజిక సేవలో ముందుండే రైతు నాయకుల సేవలను గుర్తిస్తూ, దేవాలయంలో సాయిబాబా సన్నిధిలో వెంకటప్పను శాలువాతో సత్కరించారు. అలాగే బీకేఎస్ కమిటీ సభ్యులైన జిల్లా ఉపాధ్యక్షులు మొగులప్ప (లింగిరెడ్డిపల్లి సర్పంచ్), శరణమయ్యప్ప స్వామి, శాసమూల బాలప్ప, పిడంపల్లి మహిపాల్, మున్కంపల్లి మల్లికార్జున్, నారాయణపేట పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, ఉపాధ్యక్షులు బాపనపల్లి రాము, తంగు విశ్వనాథ్‌రెడ్డి, జిల్లాసహకార దర్శి ప్రభు మీస్కీన్, ఓబులాపురం మైపాల్ రెడ్డి, పగిడిమారి నరసింహారెడ్డి, శాసనపల్లి గంప శ్రీనివాస్, పిడంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఇక దామరగిద్ద మండల అధ్యక్షుడు సుభాష్, ధన్వాడ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జజపురం లక్ష్మీకాంత్, కాట్రేరాము, ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్ కాంత్, హౌస్లనుపల్లి గ్రామ అధ్యక్షుడు పీకే ఆంజనేయులు రాజు, జట్రం, పెద్దడ్రం సుదర్శన్, ఆంజనేయులు, కావలి, దామరగిద్ద రవీందర్ తదితరులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతాంగానికి ఎల్లవేళలా తమ శాయశక్తుల మేరకు సహకారం అందిస్తామని బీకేఎస్ నాయకులు తెలిపారు.



వెంకటప్పను సన్మానిస్తున్న బికెఎస్ కమిటి సభ్యులు

## డీసీసీ కార్యవర్గంలో అన్ని కులాలకు అవకాశం

### టీపీసీసీ చీఫ్ ఆమోదంతోనే జిల్లా కమిటీ ప్రకటన : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్న, జెండా మోసిన వారికి, అన్ని కులాల వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంలో ఎంపికచేసినట్లు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాల యంలో సోమవారం ఆయన 73 మందితో కూడిన డీసీసీ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకొని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో డీసీసీ కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. డీసీసీ ఉపాధ్యక్షులుగా వేముల కృష్ణయ్య, బి. మధుసూదన్ రెడ్డి ఎన్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకట నర్సింహారెడ్డి, పోలేపల్లి యాదయ్య, సయ్యద్ మిన్హాజుద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి లను ఎంపిక చేసినట్లు తెలిపారు. కోశాధికారిగా జి.రాజేందర్ రెడ్డి, అధికార ప్రతినిధులుగా కంచిని లక్ష్మణ్, బాల నర్సింలు, జీడీ నారాయణలను ఎంపిక చేశామని, అదే విధంగా జిల్లా ప్రధాన కార్యదర్శులుగా 21 మంది, జిల్లా కార్యదర్శులుగా 22 మంది, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 19 మందిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

**నేడు టీపీసీసీ అధ్యక్షుడి రాక :** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ నేడు జిల్లాకు వస్తున్నట్లు సంజీవ్ ముదిరాజ్ వెల్లడించారు. మొదటిసారిగా రానుండడంతో స్థానిక మెట్టుగడ్డ నుంచి ఘనంగా స్వాగతం పలుకుతామని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు పార్టీ కార్యాలయంలో కార్యవర్గంతో సమావేశం, ఆనంతరం షాలీమార్ ఫంక్షన్ హాల్లో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారని ఆయన తెలిపారు. సమావేశంలో టిపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు కంచిమి లక్ష్మణ్, గోనెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

## జాతీయ నాయకుల స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

### బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప

**కృష్ణ, ఏప్రిల్6 ప్రభాతవార్త :** క్రిష్ణ మండలం కున్సిలో బీజేపీ పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బూత్ అధ్యక్షులు కొండనోళ్ల శరణగౌడ జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప దేశస్వాతంత్రానంతరం దేశ విభజన శక్తుల కుటిలరాజ కీయాలకు వ్యతిరేకంగా ఆనాటి ప్రభుత్వంలో నుండి బైటికి వచ్చిన శంప్రసాద్ ముఖర్జీ, దీందయాల్ ఉపాధ్యాయ, జనసంఘ్ పార్టీని స్థాపించి దేశ సమైక్యత స్ఫూర్తికి కృషి చేసి జనతాదళ్‌లో విలీనం చేసారని వారి బాటలోనే 1980 ఏప్రిల్ 6 నాడు అటల్ బిహారి వాజపేయి, ఎల్‌కే అద్వానీ బీజేపీని స్థాపించి జాతీయ సమైక్యతకు అంత్యోదయం కోసం కృషి చేసారని అన్నారు. వారి బాటలోనే మూడవ సారీ అధికారంలోకి వచ్చిన బీజేపీ గౌరవ ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. వారిని ఆదర్శనంగా తీసుకొని ప్రతి నాయకుడు కార్యకర్త పార్టీ అభివృద్ధి కీ కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు ఇడిగి జనార్దన్ గౌడ, పల్లె రాము, బుర్ర రమేష్, సీనియర్ నాయకులు పిట్టల చంద్రశేఖర్, మాజీ ఉపసర్పంచ్‌లు టి.బాలరాజ్, పూజారి బీరప్ప, నల్లే సాయిబాన్న, ఇడిగి సబూగౌడ్, శివాశెట్టి సుగురప్ప, బుర్ర తిప్పన్న, పల్లె మారుతి, కుర్వ సాయిబాన్న, బీజేవైఎం నాయకుడు లోకేష్ గౌడ, అలిగేరి సంబశివా, జెగ్లీ నర్సింహా, సిద్దు, బి.సురేష్ పాల్గొన్నారు.



బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో బిజెపి నాయకులు

## తాటికొండ హైస్కూల్ ఉపాధ్యాయుల స్పెషల్ డ్రైవ్



తాటికొండలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న పీఎంశ్రీ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

**భూత్పూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం తాటికొండ పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇటీవల గ్రామంలో నిర్వహిస్తున్న నూతన విద్యార్థుల నమోదు ప్రక్రియ స్పెషల్ డ్రైవ్ మంచి సత్ఫలితాలిస్తోందని పాఠశాల హెచ్‌ఎం బైకాని బాలు యాదవ్ అన్నారు. ప్రభుత్వం విద్య, విద్యార్థుల కోసం చేపడుతోన్న వసతులు, సదుపాయాల్ని తమ ఉపాధ్యాయులు స్పెషల్ డ్రైవ్‌లో విద్యార్థుల తల్లితండ్రులకు వివరిస్తూ నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నూతన పంచాయతీ కార్యాలయానికి భూమి పూజ



కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలం ఆశన్‌పల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవరెడ్డి, ఎంపీడీఓ, ఏఈ, పంచాయత్ సెక్రటరీ, ఏఎంసి డైరెక్టర్లు శరణప్ప, నర్సప్ప, మండలఅధ్యక్షుడు బాల్‌రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఈదప్ప, గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, నాయకులు రవీంద్ర రెడ్డి, సురేందర్ రెడ్డి, భగవంతు, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మద్దూర్ పురపాలక సంఘంలో కోఆప్షన్ నామినేషన్లు 9 దాఖలు




మద్దూరు పురపాలక సంఘ కార్యాలయం

**మద్దూర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మద్దూర్ పురపాలక సంఘంలో కోఆప్షన్ సభ్యుల నామినేషన్ ప్రక్రియ సోమవారం కొనసాగి మొత్తం 9 దాఖలయ్యాయని కమిషనర్ సి. శ్రీకాంత్ తెలిపారు. మైనారిటీ వర్గం నుంచి నలుగురు (ఎం.డి. యాసిన్, కాగితాల ఖయ్యూం, అబీబా బేగం, రజియా బేగం), జనరల్ వర్గం నుంచి ఐదుగురు(శంకర్ నాయక్, చిన్న కృష్ణయ్య, యాదవ్ రెడ్డి, నర్సమ్మ, విజయలక్ష్మి) నామినేషన్లు సమర్పించారు. నామినేషన్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించబడుతోందని తెలిపారు.

## ఉప్పునుంతల గ్రామపంచాయతీని సందర్శించిన డిఎల్‌పిఓ

**ఉప్పునుంతల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీని సోమవారం అచ్చంపేట డివిజన్ పంచాయతీ అధికారి వెంకటప్రసాద్ సందర్శించారు. గ్రామపంచాయతీ రికార్డులను, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనుల పట్ల ఆయన ఆరా తీశారు. గ్రామపంచాయతీ సంబంధించిన అన్నిరకాల అధికారులను క్షుణ్ణంగా పరిశీలించారు. సందర్శించిన వారిలో అచ్చంపేటడివిజన్ పంచాయతీఅధికారి వెంకట ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌లు ఉన్నారు.

## నేడు ఉచిత నేత్ర వైద్య చికిత్సశిబిరం

**దేవరకద్ర, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలనుండి 12గంటలవరకు కోట్లభగవంతురెడ్డి సేవా సమితి రామ్ రెడ్డి లైన్స్‌క్లబ్ పాలమూరు వారి ఆధ్వర్యంలో ఉచితంగా నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహించబడును. ఈ సందర్భంగా ఉచితంగా కంటి చూపుకు సంబంధించి సమస్యలను పరిశీలించి, ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడును. కంటి చూపు లోపాలు ఉన్నవారు డాక్టర్లచే పరీక్ష నిర్వహించబడును. కంటి సమస్య ఉన్నవారు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోట్ల రాందేవ్ రెడ్డి అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తాం

### కౌకుంట్ల ఎంపీడీవో శివప్రసాద్




ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

**దేవరకద్ర, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తామని కౌకుంట్ల ఎంపీడీవో శివప్రసాద్ అన్నారు. సోమవారం కౌకుంట్ల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను వారంలోపు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీవో శివప్రసాద్ అన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం



ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ శ్రీనివాస రావు

**గద్వాల ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** బాధితుల సమస్యలదిశగా,ప్రజలకు పోలీస్‌సేవలు మరింత చేరువ దిశగా పనిచేయాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.సోమవారం జిల్లాపోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 15 ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు.అనంతరం ఫిర్యాదుదారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్లద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లాఎస్పీ ఆదేశించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమేలక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు,ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**నర్వ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నర్వ మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు అజిత్ సింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ ఆవిర్భావ దినోత్సవానికి మండలంలోని బీజేపీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. మండల అధ్యక్షుడు బీజేపీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేశ్వర రావు, పి.ఆంజనేయులు, నీరాజ్ అడ్వకేట్, వెంకటేశ్వర రెడ్డి, అంజి రెడ్డి, ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సేవలు ఆపవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రి, ఎం సి హెచ్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అందిస్తున్న సేవల గురించి వివరించారు.

**వ్యాయామం తోనే ఆరోగ్యం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

మనిషి రోజు వారి కార్యక్రమాల్లో వ్యాయామానికి అధికప్రాధాన్యతను ఇవ్వాలని ప్రతిరోజు అరగంట వ్యాయామం చేస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలోని కొత్తకోట రోడ్డులో జగత్ పల్లి గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు నూతనంగా ఏర్పాటు చేసుకున్న అధునాతన గోల్డెన్ జిమ్మును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 30 నిమిషాలపాటు జిమ్‌లో వ్యాయామం చేయడం ద్వారా మనిషిలోని దయాబెటిస్, రక్తపోటు,గుండె సంబంధిత వ్యాధులు, ఆర్థరైటిస్ ,క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి తప్పించుకోవడమే తోపాటు రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చునని సూచించారు. దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి అధునాతన జిమను ఏర్పాటు చేయడం అభినందనీయమని యువకుడు గణేష్ ను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్మం ముడతలు పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. తీవ్రమైన సందర్భాల్లో పిల్లల్లో ఫిట్స్ రావడం, పెద్దల్లో హృద్రోగ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని జిల్లాఅధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి అధిక ఉష్ణతాపం ప్రమాదాల పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి తాపం నుండి పశువులను, అడవి జంతువులను రక్షించేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామాల్లో పశువులకు నీడ, తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు అడవుల్లో నీటి గుంటలు, నీటి సాసర్లు ఏర్పాటు చేసి జంతువులు, పక్షులకు తాగునీరు అందేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా తీవ్రమైన ఎండ,వడ దెబ్బ పై ప్రజారోగ్య సూచనలు పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్‌బి హరిప్రియ, డిఆర్‌ఓ రాంరెడ్డి, జెడ్‌పి సిఈఓ ఇంచార్ డిపిఓ వెంకట రెడ్డి, ఆర్‌డిఓ నవీన్, డిఆర్‌డిఓ నరసింహులు, జిల్లా వైద్య అధికారి డా.కృష్ణ, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వనమహోత్సవం ప్రణాళికను సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు.ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల కోసం కార్మికుల సమీకరణ ఏప్రిల్ 2026 నెలలో5 నుంచి 6 లక్షల మాన్‌డేస్ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ద్వారా 100శాతం హాజరు నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ మధుసూదన్‌నాయక్, రెవెన్యూ అదనపుకలెక్టర్ జెఎల్‌బి హరిప్రియ,డిఆర్‌డిఓ నర్సింహులు,సిపిఓ రవీందర్, డిఎఫ్ఓ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిష్కరిస్తే ప్రజలు చిన్న చిన్న సమస్యలకే ఇక్కడి వరకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఆయా శాఖల అధికారులు క్రమం తప్పకుండా తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకుని తమ శాఖల పరిధిలో వచ్చిన ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, ఎయిడ్స్, యోగా, తదితర అంశాలపై వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవకుండా అన్ని మండలాల ప్రత్యేక అధికారులు,సంబంధితశాఖల సిబ్బంది తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు అవగాహన కలిగిస్తూ, అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. తహసిల్దార్ లు, ఎంపీడీవోలు ఇతర ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ కొన్ని శాఖల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం సరికాదన్నారు. సెన్సస్ పై ఆయా మండలాల సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సహకరించాలన్నారు.

## ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు.సోమవారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 22వవార్డులో డ్రైనేజీ వ్యవస్థ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని విద్య, వైద్య రంగాలతో పాటు పట్టణ ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు, ప్రతి వార్డు వార్డు కు నూతన సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్‌ను ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజశేఖ ర్ రెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్స్ మాధవి రాజు, శ్రీనివాసులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**మాగనూర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** మండలంలోని అమ్మపల్లి గ్రామంలో మంత్రి వాకిటి శ్రీహరి తమ్ముడు శేషగిరి,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు.మాగనూర్‌మండలంలో మొట్టమొదటి ఇందిరమ్మఇల్లు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శేషగిరి మాట్లాడుతూ పేద కుటుంబానికి సొంత ఇంటి కల నిజం చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పౌరుడు ఆత్మగౌరవంతో బతకడానికి ప్రభుత్వం కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, వడ్వాట్ గ్రామ సర్పంచ్ రవీందర్, నాయకులు శివరాం రెడ్డి, కృష్ణమూర్తి, అమ్మపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కృష్ణ,శ్రీనివాసులు, రాములు పార్టీ కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరులో చెక్కుల పంపిణీ

**మద్దూరు,ఏప్రిల్6 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ మహేష్‌గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం సోదరుడు, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి వెంకట్ రెడ్డి (కాడ) హాజరుకానున్నారు. పట్టణంలోని అర్హులైన లబ్ధిదారులకు ఈ సందర్భంగా చెక్కులను అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొనాలని అధికారులు కోరారు.

# తెలంగాణలో విద్యా అభివృద్ధికి పెద్దపీట

### ఎయుపిఎస్ దత్తత తీసుకున్న రాజుకు ప్రత్యేక అభినందనలు : ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఎయుపిఎస్ పాఠశాల పునః ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉప్పునుంతల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధికి పాటుపడిన రాజుకు ప్రత్యేక అభినందనలు అని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ఏయుపి ఎస్ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ పాఠశాల భవనం కొద్ది రోజులుగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారింది. పాఠశాల పై కప్పు, వర్షాకాలం వస్తే జాలువారుతున్న వర్షం, పెచ్చులూడుతున్న గోడలు, ప్రమాద బారిన పడ్డ ప్రభుత్వ పాఠశాలను పట్టణానికి చెందిన ఎస్.రాజు దత్తత తీసుకొని దెబ్బతిన్న పాఠశాల భవనాన్ని, పాఠశాల అభివృద్ధికి తన సొంత ఖర్చుతో పాఠశాల భవనానికి మరమ్మతు పనులు చేపట్టి పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. పాఠశాల తరగతి గదులు, పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు ఆటపాటలకు కావలసిన సౌకర్యాలు కల్పించారు. ఎ యూపీఎస్ పునః ప్రారంభించిడం కోసం మానవత్వం చాటుకున్న పట్టణానికి చెందిన ఎస్. రాజు ను ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తూ విద్యారంగానికి పెద్దపీట వేసిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్య వైద్య రంగానికి పెద్ద పీఠ వేసిందని ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. పట్టణానికి చెందిన రాజు భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టి పట్టణాభివృద్ధికి సహకరించాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టే దాతలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కుల మతాలు తారతమ్యం లేకుండా నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభించడం జరుగుతుందని ఆయన అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించి 2500 మంది విద్యార్థులకు ఉచిత నిర్బంధ విద్య అందించడం జరుగుతుందన్నారు.

**15 లక్షల వరకు ఆర్థిక సహాయం..**

పట్టణంలో ఏయుపిఎస్‌పాఠశాల దెబ్బతిని విద్యార్థులకు అసౌకర్యంగా ఏర్పడినట్లు పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణానికి చెందిన కొంతమంది ప్రముఖులు, విద్యావేత్తలు తమ దృష్టికి తీసుకురావడంతో దెబ్బతిన్న పాఠశాల అభివృద్ధికి పాటుపడతారని ఆమె ఇచ్చి దాదాపు రూ.15 లక్షల వ్యయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని పట్టణానికి చెందిన ఎస్.రాజు పేర్కొన్నారు. తమ గ్రామంలో పాఠశాల దెబ్బతిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ వంతు కృషి చేయాలని మానవత్వంతో పాఠశాల అభివృదికి కృషి చేయడం జరిగిందని భవిష్యత్తులో మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు అందరి సహకారంతో ముందుకెళ్తానని పేర్కొన్నారు. పట్టణంలో ఏయుపిఎస్ పాఠశాల పునః ప్రారంభానికి కృషి చేసిన ఎస్ రాజును ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ, మేధావులు, పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు,నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఎంపిడిఓ వెంకటేష్,మండల విద్యాశాఖాధికారి జీవన్ కుమార్,ఆ పాఠశాల హెచ్‌ఎం బిచ్చ నాయక్, రంగాపూర్ నిరంజన్ షావలి చైర్మన్ రఫీ,నాయకులు కటకంరఘురాం,కొండూరు చంద్రశేఖర్,బిజెపి సీనియర్‌నాయకులు మండికారి బాలాజీ, బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణవాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

### పేద మహిళలకు చీరల పంపిణీ

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటే పల్లి పురుషోత్తం



బిజెపి ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న బిజెపి నాయకులు

**వనపర్తి,ఏప్రిల్6, ప్రభాతవార్త :**భారతీయ భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో నూతన జెండావిష్కరణ నిర్వహించడం జరిగింది. బిజెపి జండా ఆవిష్కరణ అనంతరం జిల్లా నాయకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో బిజెపిపార్టీకి 47ఏళ్ళయిన సందర్భంగా 47 మంది పేద మహిళలకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నారాయణ మాట్లాడుతూ డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవేశించి ప్రవచించిన ఏకాత్మ మానవతావాదానికి కట్టుబడి పంక్తిలో చిట్టచివరి వ్యక్తికి ఫలాలు అందించాలన్న అంత్యోదయ స్ఫూర్తితో సబ్ కా సాత్ సబ్ కా వికాస్‌సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ నినాదమే విధానంగా అటల్ జి అద్వానీ గార్ల మార్గదర్శనంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థ 4వ స్థానంలోకి చేరుకున్నామని 2014 నుండి 2026 వరకు 12ఏళ్ల పాలనలో ఒక్క అవినీతి మరక లేకుండా దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి సొంతమని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మెంటేపల్లి గ్రామాన్ని బిజెపి అడ్డాగా మార్చే ప్రయత్నం ఈరోజు అంకురార్పణ చేయడం జరిగిందని ఎన్నికల వరకు రాజకీయాలు చేసే మనస్తత్వంతో ఉన్న నేను అభివృద్ధికి నిరంతర కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, ఉపాధ్యక్షులు రాఘవేంద్రరావు, కోశాధికారి బండారు కుమారస్వామి. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, జూనియర్ నాయకుడు ఆగ పోగు కుమార్, భోగిల రామ్మోహన్, గాసరాజు ప్రవీణ్, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతికుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రంగస్వామి గౌడ్, మండల అధ్యక్షుడు చంద్ర వెంకటేష్, ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, మండల అధ్యక్షుడు లవ కుమార్ రెడ్డి, కోశాధికారి రాజేష్ రెడ్డి, నాయక్ సర్వేశ్ గౌడ్, రఘు, కమిటీ అధ్యక్షుడు మందసోమన్న మెంటపల్లి, నాయకులు తిరుమలయ్య, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వంద శాతం గ్రౌండింగ్ పూర్తి చేయాలి

### సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా మంజూరు జిల్లా అభివృద్ధికి మంజూరు చేసిన అభివృద్ధి పనులను వంద శాతం గ్రౌండింగ్ చేసేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి2,2025న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి జిల్లాలో రూ.879.80కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని,వాటి గ్రౌండింగ్ ఎంతవరకు వచ్చింది అనే విషయాలను సంబంధిత శాఖల అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేసిన పనుల పురోగతిపై ముఖ్యమంత్రి కార్యాలయం ప్రత్యేక దృష్టి పెట్టిందని అందువల్ల ఆయాశాఖల పరిధిలో ఉన్న పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు.శ్రీరంగాపూర్ ఆలయం పర్యాటక రంగానికి సంబంధించిన 1.5కోట్ల పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని టూరిజం అధికారిని ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. అగ్రిమెంట్ పూర్తి అయిన పనులను వెంటనే గ్రౌండింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ( ట్రాన్స్‌కో) విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని, భూసేకరణకు సంబంధించి ఏమైనా పెండింగ్‌లో ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.

**పట్టణంలోని ఆడిటోరియంను మనుగడలోకి తీసుకురావాలి ...** పట్టణంలో నిర్మించిన ఆడిటోరియం భవనాన్ని సాధ్యమైనంత త్వరగా మనుగడలోకి తీసుకురావాలని టౌన్ ప్లానింగ్ కార్యనిర్వహక ఇంజనీరును ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి తీసుకొని అవసరమైన మార్పు చేర్పులు, కుర్చీలు, సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి మనుగడలోకి తీసుకురావాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ కార్యనిర్వహక ఇంజనీరు విజయ్ భాస్కర్ రెడ్డి, డీఎస్పీ బాలాజీ నాయక్, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు విజయ్ కుమార్, ఇరిగేషన్, పర్యాటక తదితర శాఖల ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరణలో భాగంగా మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు యాట రామకృష్ణ

**జడ్చర్ల ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** నేడు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జడ్చర్ల మండల అధ్యక్షులు యాట రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం మండల బిజెపి కార్యాలయంపై జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు యాట రామకృష్ణ మాట్లాడుతూ, దేశాభివృద్ధి, సుస్థిర పాలన, ప్రజల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. పార్టీ స్థాపన నుండి ఇప్పటి వరకు దేశ ప్రయోజనాలను ముందుంచుకుని "నేషన్ ఫస్ట్" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతోందని తెలిపారు.అలాగే, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువ అవుతున్నాయని, భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు కాశన్న గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్ ఓబీసీ మండల అధ్యక్షులు శివకుమార్ యాదవ్ యువమోర్చా మండల అధ్యక్షులు కొండ గణపతి గుప్తా మరియు మండల కోశాధికారి గౌరీశంకర్ బూతు అధ్యక్షులు యాదగిరి లింగం మాచారం తిరుపతి బూరుగుపల్లి రాధాకృష్ణ గోపాల్ నాయక్ జీవన్ ధనుంజయ్ మహేష్ రాథోడ్ గిరి గొల్లపల్లి శేఖర్ నవీన్ మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజావాణిలో 29 ఫిర్యాదులు

### కోయిలకొండ, అప్పక్‌పల్లి రోడ్డు వెంటనే పూర్తి చేయాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 29 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినిపించగా, కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము నేతృత్వంలో కోయిలకొండ అప్పక్‌పల్లి రోడ్డు పూర్తి చేయాలంటూ వినతి పత్రం సమర్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ఈ రోడ్డు పనులు నాలుగేళ్లుగా పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు ముఖ్యంగా కోటకొండ నుంచి అమ్మిరెడ్డిపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డు దుస్థితి కారణంగా ప్రయాణం ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. రోడ్డు తవ్వి వదిలేయడంతో పెద్ద గుంతలు ఏర్పడి వాహనాలు తరచూ దెబ్బతింటున్నాయని, ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అనుమతుల సమస్యతో కొన్ని ప్రాంతాల్లో పనులు నిలిచిపోయాయని అధికారులు తెలియజేస్తున్నారని చెప్పారు. సంవత్సరాల పాటు పనులు అసంపూర్తిగా ఉండటంపై పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వర్షాకాలానికి ముందే పనులు పూర్తయ్యేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ట్విన్నింగ్ కార్యక్రమంలో పీఎంశ్రీ శ్రీరంగాపూర్ పాఠశాల విద్యార్థులు

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఎలాంటి నిలుపుదల లేకుండా ఉన్నత విద్యలో కొనసాగేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ రంగాపూర్ పాఠశాల విద్యార్థులు సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే చిట్యాల గురుకుల పాఠశాలను సందర్శించారు. చిట్యాల గురుకుల ప్రిన్సిపాల్ స్రవంతి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందుతున్న సౌకర్యాలను వివరించారు. తరగతి గదులు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆట స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలను విద్యార్థులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజు, ఉపాధ్యాయులు వసంతపురం రాజు, దామోదర్ బాబు, ప్రకృతమ్మ, బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో జయరాం నాయక్

**నవాబుపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. మండలంలో ప్రతి శనివారం నిర్వహించే ప్రజావాణి ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోమవారం నవాబుపేట మండలం కార్యాలయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ప్రజావాణిలో స్వీకరించిన ఆయా ఫిర్యాదులు, ఆర్జీలకు సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కార మార్గం చూపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆయా శాఖల అధికారులు ఎంపీఓ బద్రినాయక్ తహసిల్దార్ సువర్ణ, ఏపీఓ జ్యోతి ఏపిఎం శ్రీహరి, హౌసింగ్ ఏఈ కురుమూర్తి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఇసుక అక్రమ రవాణా

## చేస్తున్న టిప్పర్ పట్టివేత

**కెటిదొడ్డి ఏప్రిల్ 06, ప్రభాత వార్త:** కర్ణాటక నుండి ఎటువంటి అనుమతులు లేకుండా సోమవారం కెటిదొడ్డి మండల పరిధిలోని గంగన్ పల్లి గ్రామానికి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న " కెప 33 ఏ 8616" నెంబర్ గల టిప్పర్ ను కెటిదొడ్డి పోలీసులు పట్టుకొన్నారు. .డ్రైవర్ యజమాని పాతపాళెం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై పి.శ్రీనివాసులు తెలిపారు .

### హజిలాపూర్‌లో

## అనుమానాస్పద మృతి

**దేవరకద్ర, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల పరిధిలోని హజిలాపూర్ గ్రామంలో వ్యక్తి అనుమానాస్పద మృతి కలకలం రేపింది. గ్రామానికి చెందిన వాకిటి వెంకటేష్ (52) ఆదివారం ఎప్పటిలాగే వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లాడు.మధ్యాహ్నం సమయంలో పొలందగ్గరకు వెళ్లిన భార్య నరసమ్మకు భర్త కనిపించకపోవడంతో ఆందోళనకు గురై, పరిసర ప్రాంతాల్లో వెతుకుతుండగా సమీప పొలంలో వెంకటేష్ అపస్మారక స్థితిలో పడిపోయి కనిపించాడు. దీంతో ఆమె వెంటనే బంధువులకు సమాచారం ఇచ్చి, చికిత్స నిమిత్తం ఆటోలో దేవరకద్ర లోని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సోమవారం అంత్యక్రియల ఏర్పాట్లలో భాగంగా మృతదేహానికి స్నానం చేయిస్తుండగా గొంతు దగ్గర చిన్న గాయాలు కనిపించడంతో కుటుంబ సభ్యులకు అనుమానంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై నాగన్న తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణ స్పందన

### మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డా.జానకి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని దరఖాస్తుదారులు తమ సమస్యలను తెలియజేయడానికి ఎస్పీ కార్యాలయానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి దరఖాస్తును స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడం పోలీస్ శాఖ ముఖ్య బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు వేగంగా పరిష్కారం అందించడమే లక్ష్యమని, ఎవరైనా భయపడకుండా తమ ఫిర్యాదులను తెలియజేయాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరిగేలా కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.